# పోరాట యోధుడు సర్వాయి పాపన్న

- జిల్లా వ్యాప్తంగా వర్ధంతి కార్యక్రమం
- నివాళులర్పించిన ప్రజాప్రతినిధులు, అధికారులు, గౌడ కులస్తులు



జగిత్యాల: పట్టణంలో పాపన్న గౌడ్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న అదనపు కలెక్టర్ బీఎస్ లత, ప్రజాప్రతినిధులు, అధికారులు

జగిత్యాల/కోరుట్ల/కోరుట్ల రూరల్/మల్లాపూర్/కథలాపూర్/రాయికల్, ఏప్రిల్ 2 : జిల్లా వ్యాప్తంగా బుధవారం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతిని ప్రభుత్వం, గౌడ సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించారు. పాపన్న గౌడ్ విగ్రహాలు, చిత్రపటానికి అధికారులు, ప్రజాప్రతినిధులు, గౌడ సంఘం సభ్యులు పూల మాలలు వేసి నివాళులర్పించారు. కాగా, జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి నిర్వహించారు. పాపన్న గౌడ్ చిత్రపటానికి అదనపు కలెక్టర్ బీఎస్ లత పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సహాయ బీసీ అభివృద్ధి అధికారి, గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్ గౌడ్, గౌడ, బీసీ, ఎస్సీ, ఎస్టీ సంఘాల ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. కోరుట్ల పట్టణంలో పాపన్నగౌడ్ చిత్రపటానికి గౌడ సంఘం నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మారుతీప్రసాద్, గౌడ సంఘం నాయకులు అన్నం అనిల్, తిరుమల గంగాధర్, తోడేటి విజయ్, లక్ష్మీనారాయణ, గంగాధర్, శ్రీనివాస్, రాజేందర్ పాల్గొన్నారు. కోరుట్ల మండలం ఐలాపూర్‌లో సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి గౌడ సంఘం అధ్యక్షుడు బండి నరేశ్, కోశాధికారి బొల్లపెల్లి శ్రీనివాస్, నాయకులు గంగాధర్ గౌడ్, బుచ్చిలింగంగౌడ్, రాజలింగంగౌడ్, నారాయణగౌడ్, సత్యనారాయణగౌడ్, శంకరయ్యగౌడ్, కిరణ్, వేణు, శంకర్, భూమయ్య, అంజయ్య పూలమాలలు వేసి నివాళులర్పించారు. మల్లాపూర్‌లోని భరత మాత కూడలి వద్ద పాపన్నగౌడ్ చిత్రపటానికి గీత కార్మిక సంఘం మండలాధ్యక్షుడు బండి లింగస్వామిగౌడ్, అభిలవర్ధ్, గౌడ సంఘం నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కథలాపూర్‌లో సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహానికి బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు యాగండ్ల రమేశ్‌గౌడ్, మండలాధ్యక్షుడు సత్యనారాయణగౌడ్, నాయకులు లింగంగౌడ్, పల్లె గంగాధర్, నరేందర్, శంకర్, కాశీం, కిషన్, శ్రీనివాస్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. రాయికల్ మండలంలో గౌడ సంఘం మండలాధ్యక్షుడు ఉట్ల సాయిగౌడ్, నాయకులు మర్రిపల్లి లక్ష్మణ గౌడ్, వేణు, గంగారెడ్డి, కొల్లూరి వేణు, కడార్ల చంద్రశేఖర్, కోడిపెల్లి స్వామి రెడ్డి, నల్ల గంగారెడ్డి, బత్తిని మహేశ్ గౌడ్, అల్లకొండ రాజేశం గౌడ్, బత్తిని శ్రీనివాస్ గౌడ్, మోత్కూరి కృష్ణాగౌడ్, చిన్న సత్తన్న గౌడ్, అల్లకొండ శేఖర్ గౌడ్, జయానందం గౌడ్, కౌండిన్య యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# మెకానిక్‌ల సమస్యల పరిష్కారానికి కృషి

- ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్



కోరుట్ల: మెకానిక్‌ల సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్

కోరుట్ల, ఏప్రిల్ 2: పట్టణంలోని కోరుట్ల మోటార్ సైకిల్ మెకానిక్ అసోసియేషన్ సభ్యులను ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ బుధవారం వారి సంఘ భవనంలో కలిశారు. ఈసందర్భంగా సభ్యులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగారు. బీఆర్ఎస్ హయాంలో సబ్బండ వర్గాలకు న్యాయం జరిగిందని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకుండా తాత్సారం చేస్తోందన్నారు. అసోసియేషన్‌కు స్థలం కేటాయింపుపై హామీ ఇచ్చారు. నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటానని, సమస్యలు ఎదురైతే తనకు ఫోన్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు గోవర్ధన్, ప్రధాన కార్యదర్శి రమేశ్, కోశాధికారి అంజయ్య, సభ్యులు శంకర్, రాజారాం, నందం పాల్గొన్నారు.

**ఆలయాల్లో ఎమ్మెల్యే పూజలు**

మల్లాపూర్/కోరుట్ల రూరల్, ఏప్రిల్ 2: మల్లాపూర్ మండలం చిట్టాపూర్‌లో శివ భక్తమార్కండేయస్వామి ఆలయ వార్షికోత్సవం, రాఘవపేటలో మల్లికార్జున స్వామి ఆలయంలో నవగ్రహ విగ్రహ ప్రతిష్ఠాపన వేడుకలు బుధవారం నిర్వహించారు. ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల హాజరై ప్రత్యేక పూజలు చేశారు. భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమాల్లో మాజీ జడ్పీటీసీ సందిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, సింగిల్ విండో మాజీ చైర్మన్ కాటిపల్లి ఆదిరెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నర్సయ్య, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు తోట శ్రీనివాస్, కార్యకర్తలు పాల్గొన్నారు. కాగా, కోరుట్ల మండలం నాగులపేటలోని నాగులమ్మ ఆలయ ఆవరణలో జాతర నిర్వహించారు. కాగా, ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఇక్కడ బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు దారిశెట్టి రాజేశ్, సహకార సంఘం అధ్యక్షుడు నర్సారెడ్డి, తదితరులున్నారు.



మాట్లాడుతున్న బీఆర్ఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి లోక బాపురెడ్డి

# హెచ్‌సీయూ భూముల అమ్మకాన్ని విరమించుకోవాలి

- బీఆర్ఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి లోక బాపురెడ్డి

కథలాపూర్, ఏప్రిల్ 2: హెచ్‌సీయూ భూముల అమ్మకాన్ని విరమించుకోవాలని బీఆర్ఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి లోక బాపురెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కథలాపూర్‌లో బుధవారం ఆయన బీఆర్ఎస్ నాయకులతో కలిసి విలేకరులతో మాట్లాడారు. యూనివర్సిటీల భూములను అమ్ముకోవడానికే విద్యాశాఖను సీఎం రేవంత్‌రెడ్డి తన ఆధీనంలో ఉంచుకున్నారని ఆరోపించారు. విద్యార్థులపై పోలీసులు లాఠీ చార్జీ చేయడాన్ని ఖండిస్తున్నామన్నారు. విద్యార్థులు గళమెత్తకుండా కాంగ్రెస్ ప్రభుత్వం అణిచివేయడం దారుణమన్నారు. ప్రశ్నించే గొంతుకలను అణగదొక్కడమే కాంగ్రెస్ ప్రభుత్వ విధానామా అంటూ దుయ్యబట్టారు. విద్యా సంస్థల భూములను అమ్మితే చరిత్రలో హీనులుగా మారడం ఖాయమన్నారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు కొండ ఆంజనేయులు, బద్ధం మహేందర్‌రెడ్డి, గడ్డం శేఖర్‌రెడ్డి, వినోద్‌రావు, తీట్ల శంకర్, ముస్కు భాస్కర్, ప్రిన్స్‌రెడ్డి, ముస్కు శ్రీనివాస్, కృష్ణారెడ్డి, రాజారెడ్డి, అంజయ్య, తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

# హత్య కేసులో నిందితుల అరెస్ట్

సారంగాపూర్, ఏప్రిల్ 2: పది నెలల తర్వాత లై డిటెక్టర్ టెస్ట్ ద్వారా హత్య కేసులో నిందితులను గుర్తించినట్లు డీస్పీ రఘుచందర్ తెలిపారు. జగిత్యాల రూరల్ పోలీస్ స్టేషన్‌లో బుధవారం ఆయన వివరాలు వెల్లడించారు. బీర్‌పూర్ శివారులోని రోళ్లవాగు ప్రాజెక్ట్ సమీపంలో గుర్తు తెలియని వ్యక్తిని పెట్రోల్ పోసి నిప్పంటించి, హత్య చేశారు. అప్పటి బీర్‌పూర్ పంచాయతీ కార్యదర్శి చిన్న నర్సయ్య పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారు. మొదట అనుమానంతో మృతుడి కుటుంబ సభ్యుల్లో చిన్న కుమారుడు అంకం సాయికుమార్, భార్య అంకం అరుణకు మృతదేహాన్ని చూపించగా, వారు తమకు సంబంధించిన వారిది కాదని వదిలేసి వెళ్లిపోయారు. మృతుడి ఎముకలను డీఎన్‌ఏ పరీక్ష నిమిత్తం ఎఫ్ఎస్ఎల్, హైదరాబాద్‌కు పంపి చనిపోయిన వ్యక్తి నర్సింహులపల్లి గ్రామానికి చెందిన అంకం లక్ష్మీనారాయణ(55)గా గుర్తించారు. ఈ విషయం కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వగా, ఎలాంటి బాధలేకపోవడంతో కర్మకాండ జరిపించకపోవడంతో వారి ప్రవర్తనలో అనుమానం వచ్చింది. లక్ష్మీనారాయణ చిన్న కుమారుడు సాయికుమార్, భార్య అరుణను అదుపులోకి తీసుకుని విచారించగా నేరం అంగీకరించలేదన్నారు. దీంతో లై డిటెక్టర్‌తో సాయికుమార్, అరుణను టెస్ట్‌కు పంపించగా దాని ఫలితం ఆధారంగా హత్య చేసింది వారేనని నిర్ధారించుకొని బుధవారం అదుపులోకి తీసుకుని విచారించినట్లు తెలిపారు. రోజు తాగి వచ్చి గొడవ చేస్తుండడంతో లక్ష్మీనారాయణపై పెట్రోల్ పోసి నిప్పంటించి, కాల్చి హత్య చేసినట్లు అంగీకరించడంతో అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపినట్లు డీఎస్పీ రఘుచంధర్ పేర్కొన్నారు. ఈ కేసును ఛేదించిన జగిత్యాల రూరల్ సీఐ కృష్ణారెడ్డిని అభినందించారు.

## రాయితీని సద్వినియోగం చేసుకోవాలి

మెట్‌పల్లి టౌన్, ఏప్రిల్ 2: మెట్‌పల్లి మున్సిపల్ పరిధిలో 2025–26 ఆర్థిక సంవత్సరంలో వార్షిక ఆస్తి పన్ను చెల్లించే వారికి ప్రభుత్వం 5 శాతం రాయితీ కల్పిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ మోహన్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ అవకాశాన్ని పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## జిల్లాలో సిటీ పోలీస్ యాక్ట్

జగిత్యాల కలెక్టరేట్, ఏప్రిల్ 2: జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా ఈ నెల 31 వరకు సిటీ పోలీస్ యాక్ట్ అమలులో ఉంటుందని ఎస్పీ అశోక్ కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పోలీసుల అనుమతి లేకుండా ధర్నాలు, రాస్తారోకోలు, నిరసనలు, ర్యాలీలు, పబ్లిక్ మీటింగ్‌లు చేపట్టరాదని పేర్కొన్నారు. ఇందుకోసం అన్ని వర్గాల ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు.

## బాధిత కుటుంబానికి పరామర్శ

జగిత్యాల రూరల్, ఏప్రిల్ 2: మండలంలోని తక్కళ్లపల్లి గ్రామానికి చెందిన దాసరి లచ్చయ్య గౌడ్ ప్రమాదవశాత్తు ఈత చెట్టుపై నుంచి పడి మృతి చెందాడు. బాధిత కుటుంబాన్ని బుధవారం జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ అధ్యక్షుడు, గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు డాక్టర్ చంద్రశేఖర్ గౌడ్ పరామర్శించారు. ఆయన వెంట నాయకులు రాజ్ కుమార్, సాయిగౌడ్, శ్రీనివాస్, శ్రీకాంత్, తదితరులున్నారు.

## యంత్రాల పంపిణీ

జగిత్యాల, ఏప్రిల్ 2: కుంబార సశక్తి కరణ్ కార్యక్రమంలో భాగంగా గ్రామోద్యోగ్ వికాస్ యోజన కింద ఆధునిక యంత్రంపై కుండలు తయారీలో శిక్షణ పొందిన 20 మందికి ఖాదీ, గ్రామీణ పరిశ్రమ కమిషన్ ఆధ్వర్యంలో బుధవారం యంత్రాలు పంపిణీ చేశారు. దరూర్ క్యాంపులో నిర్వహించిన కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్ ఉప్పులూటి వినయ్, కుమ్మరి సంఘం జిల్లా అధ్యక్షుడు కృష్ణ, సంఘం సభ్యులు మామిడిపెల్లి మహిపాల్, సిరికొండ రాజన్న, మర్రిపెల్లి శంకర్, రాదారపు రాజేశం, సిరికొండ శ్రీనివాస్, మొండయ్య, రమేశ్, నరేశ్, శేఖర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## నాగారంలో పశువైద్య శిబిరం

ధర్మపురి, ఏప్రిల్ 2: మండలంలోని నాగారం గ్రామంలో ధర్మపురి ఏఎంసీ ఆధ్వర్యంలో పశువైద్య శాఖ సహకారంతో బుధవారం ఉచిత పశు వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. శిబిరాన్ని ఏఎంసీ చైర్‌పర్సన్ చిలుముల లావణ్య–లక్ష్మణ్ ప్రారంభించారు. 136 పశువులకు వివిధ పరీక్షలు చేసి, పాడి రైతులకు సబ్సిడీపై పశుగ్రాస విత్తనాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పశువైద్యాధికారులు దుంపల వేణుగోపాల్, సునీల్‌కుమార్, ఏఎంసీ వైస్ చైర్మన్ సంగ నర్సింహులు, సభ్యులు ఎండీ రఫీయొద్దీన్,రాజయ్య, అంజయ్య, ఏఎంసీ మాజీ చైర్మన్ భాస్కర్ రెడ్డి, సత్యనారాయణరెడ్డి, మహిపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

## దరఖాస్తుల ఆహ్వానం

ధర్మపురి, ఏప్రిల్ 2: ధర్మపురిలోని మహాత్మా జ్యోతిబా పూలే సంక్షేమ గురుకుల డిగ్రీ కళాశాల (పురుషుల)లో గెస్ట్ లెక్చరర్ పోస్టులకు అర్హత, ఆసక్తి గల వారు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ ఎలగొండ రాధాకిషన్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. డిగ్రీ ప్రథమ, ద్వితీయ, తృతీయ సంవత్సర విద్యార్థులకు గణితం, కామర్స్ సబ్జెక్టులు బోధించడానికి ఎమ్మెస్సీ(మ్యాథ్స్), ఎంకాం 55 శాతం ఉత్తీర్ణతతో పాటు పీహెచ్‌డీ/నెట్/సెట్ అర్హత గల అభ్యర్థులు తమ పూర్తి బయోడెటా, సర్టిఫికెట్ల జిరాక్స్ పత్రులతో ఈనెల 5లోగా కళాశాలలో దరఖాస్తులు చేసుకోవాలని పేర్కొన్నారు. వివరాలకు సెల్ నంబర్ 80194 29413, 95732 27028లో సంప్రదించాలని కోరారు.

## 4న దుకాణాల నిర్వహణకు వేలం పాట

మల్యాల(కొడిమ్యాల), ఏప్రిల్ 2: మల్యాల గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో ఈనెల 4న షాపింగ్ కాంప్లెక్స్‌లోని మడిగెలు, వాటర్ ప్లాంట్, తైబజార్‌కు వేలం పాట నిర్వహిస్తున్నట్లు గ్రామ పంచాయతీ ఈవో శ్రీకాంత్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల వారు రూ. 10 వేల డిపాజిట్ చెల్లించి వేలం పాటలో పాల్గొనాలని పేర్కొన్నారు.

## కరపత్రం ఆవిష్కరణ

జగిత్యాల టౌన్, ఏప్రిల్ 2: పట్టణంలోని ఒకటో వార్డులో గల హనుమాన్ ఆలయం వద్ద వీర హనుమాన్ విజయ యాత్రకు సంబంధించిన కరపత్రాన్ని భారత్ సురక్ష సమితి సభ్యులు ఆవిష్కరించారు. భారత్ సురక్ష సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఏసీఎస్ రాజు, మాజీ కౌన్సిలర్ అనిల్‌కుమార్, గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

## 'అగ్నివీర్'కు కోరుట్ల విద్యార్థి ఎంపిక

కోరుట్ల, ఏప్రిల్ 2: పట్టణంలోని రామకృష్ణ డిగ్రీ, పీజీ కళాశాల విద్యార్థి కొడిమ్యాల శ్రీపాల్ అగ్నివీర్‌గా ఎంపికయ్యాడు. శ్రీపాల్‌ను బుధవారం కళాశాల కరస్పాండెంట్ యాద రామకృష్ణ, డైరెక్టర్ హరిప్రియ–అంజయ్య గౌడ్, ప్రిన్సిపాల్ ప్రవీణ్‌కుమార్ అభినందించారు.

## ప్రతిభావంతురాలికి ప్రోత్సాహకం

ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 2: డబ్బా ప్రభుత్వ పాఠశాల విద్యార్థి నేమూరి బ్లెస్సికా మండల కేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన జనరల్ నాలెడ్జ్ పోటీల్లో ప్రతిభ చూపింది. కాగా, బ్లెస్సికాకు ప్రధానోపాధ్యాయుడు తనుగుల రమేశ్ బుధవారం రూ.500 నగదుతో పాటు మెడల్ అందించారు. పాఠశాల కమిటీ చైర్‌పర్సన్ లింగంపల్లి లక్ష్మి, ఉపాధ్యాయులు అశోక్, అల్లకట్టు సత్యనారాయణ, రాజేశ్, శంకర్, నర్సయ్య, అంగన్‌వాడీ టీచర్ గంగమణి పాల్గొన్నారు.

## 'ఈ-పాస్' ద్వారానే ఎరువులు విక్రయించాలి

మెట్‌పల్లి రూరల్, ఏప్రిల్ 2: ఫర్టిలైజర్ దుకాణాల్లో ఎరువుల విక్రయాలను ఈ–పాస్ యంత్రాల ద్వారానే చేపట్టాలని జిల్లా వ్యవసాయాధికారి భాస్కర్ సూచించారు. మండలంలోని బండలింగాపూర్, మెట్‌పల్లి, రేగుంటలో ఫర్టిలైజర్ దుకాణాలను బుధవారం ఆయన తనిఖీ చేశారు. స్టాక్ రిజిస్టర్లు, బిల్‌బిక్కులు, లైసెన్సులను పరిశీలించారు. ఆయన వెంట ఏవో దీపిక, ఏఈవో నరేశ్ ఉన్నారు.

## ఈఎంటీల సేవలు అభినందనీయం



కేక్ కట్ చేస్తున్న ఈఎంటీ సిబ్బంది

జగిత్యాల, ఏప్రిల్ 2: జిల్లాలో ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ల సేవలు అభినందనీయమని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్ కొనియాడారు. స్థానిక మాతా శిశు సంరక్షణ కేంద్ర కార్యాలయంలో బుధవారం ఈఎంటీల దినోత్సవం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా వైద్యాధికారి మాట్లాడుతూ, 108 సిబ్బంది ప్రజలకు అందిస్తున్న సేవలను కొనియాడారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన సిబ్బందిని శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ శ్రీనివాస్, 108 జిల్లా కో–ఆర్డినేటర్ రాము, ప్రభుత్వ దవాఖాన ఇన్‌చార్జి అసిస్టెంట్ డైరెక్టర్ కుమారస్వామి, ఆరోగ్య విద్యా బోధకులు కటుకం భూమేశ్వర్, తరాల శంకర్, ఆరోగ్య విస్తీర్ణాధికారులు రాజేశం, శ్రీధర్, 108 సిబ్బంది పాల్గొన్నారు.

## దరఖాస్తుల గడువు పొడిగింపు

జగిత్యాల రూరల్/మెట్‌పల్లి టౌన్, ఏప్రిల్ 2: రాజీవ్ యువ వికాసం పథకానికి దరఖాస్తు గడువును ఈనెల 14వ తేదీ వరకు పొడిగించినట్లు జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి, మెట్‌పల్లి మున్సిపల్ కమిషనర్ మోహన్ బుధవారం వేర్వేరు ప్రకటనల్లో పేర్కొన్నారు. జిల్లాలో అర్హత, ఆసక్తి గల యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు పేర్కొన్నారు.

## రేపు షెడ్యూల్డ్ కులాల, తెగల సమస్యలపై సమావేశం

జగిత్యాల రూరల్, ఏప్రిల్ 2: జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల, తెగల కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యతో పాటు ఐదుగురు సభ్యులు శుక్రవారం మధ్యాహ్నం 2.30 గంటలకు షెడ్యూల్డ్ కులాల, తెగల సమస్యలపై సమీక్షా సమావేశం నిర్వహించనున్నట్లు కలెక్టర్ కార్యాలయ ఏవో హకీం బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. షెడ్యూల్డ్ కులాలు, తెగల భూములు, అట్రాసిటీకి సంబంధించిన సమస్యలపై సమీక్షిస్తారని తెలిపారు. సాయంత్రం 5 గంటలకు నాచుపల్లి జేఎన్‌టీయూ ఇంజినీరింగ్ కళాశాలలో రూల్ ఆఫ్ రిజర్వేషన్‌పై సమీక్షా సమావేశం నిర్వహిస్తారని పేర్కొన్నారు.

## గ్రామీణులకు ఆర్థిక భరోసా కల్పించేందుకే 'ఉపాధి హామీ'

జగిత్యాల, ఏప్రిల్ 2: గ్రామీణులకు ఆర్థిక భరోసా కల్పించేందుకే యూపీఏ హయాంలో ఉపాధి హామీ పథకాన్ని దేశంలో ప్రవేశపెట్టిందని మాజీ మంత్రి జీవన్ రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్‌లో బుధవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కూలి రేటు రూ. 400కు పెంచడంతో పాటు వేసవి భత్యం ఏప్రిల్, మే నెలలకు గానూ 30 శాతం అదనంగా చెల్లించాలని కేంద్రానికి నివేదించాలని సీఎంకు విజ్ఞప్తి చేశారు. ఉపాధి హామీ ద్వారా ఎస్సారెస్పీ కాలువల్లో పూడిక తీయాలని కోరారు. ఆయన కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

## మున్నూరు కాపు సంఘం కార్యవర్గం

పెగడపల్లి, ఏప్రిల్ 2: పెగడపల్లి మండలం లింగాపూర్ గ్రామంలో బుధవారం మున్నూరు కాపు సంఘం కార్యవర్గాన్ని నియమించారు. సంఘం అధ్యక్షుడిగా గోనె మధుకర్, ప్రధాన కార్యదర్శిగా కాశెట్టి బాలరాజ్, కోశాధికారిగా కాశెట్టి వీరేశం ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## ఆలయాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు అభినందనీయం

వెల్గటూర్, ఏప్రిల్ 2: ఆలయాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం అభినందనీయమని ధర్మపురి సీఐ రాంనర్సింహారెడ్డి కొనియాడారు. వెల్గటూర్ మండలం కిషన్‌రావుపేటలోని నాగపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయగా, ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ, సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాలను నియంత్రించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ ఉమాసాగర్, ఆలయ కమిటీ చైర్మన్ నైనాల అజయ్, గౌరవాధ్యక్షుడు కుమ్మరి వెంకటేశ్, కోశాధికారి తరల్ల శివ కుమార్, ఉపాధ్యక్షుడు పాదం సురేశ్, అర్చకుడు సాయికృష్ణ పాల్గొన్నారు.

## అనాథ చిన్నారులకు ఆర్థిక సాయం

వెల్గటూర్, ఏప్రిల్ 2: ఎండపల్లి మండలం మారేడుపల్లి గ్రామానికి చెందిన బిట్కు తిరుపతి (దివ్యాంగుడు) వారం క్రితం అనారోగ్యంతో మృతి చెందాడు. అతని భార్య రెండేళ్ల క్రితం మృతిచెందింది. వీరికి ఇద్దరు పిల్లలు ఉండగా, అనాథలయ్యారు. గ్రామానికి చెందిన కొందరు యువకులు పిల్లల పరిస్థితిని వివరిస్తూ సోషల్ మీడియా గ్రూప్‌లలో పోస్ట్ చేశారు. స్పందించిన ధర్మారం యోగా సమితి సభ్యులు బుధవారం చిన్నారులకు రూ. 12 వేల నగదు అందజేశారు. ఈ కార్యక్రమంలో యోగా గురువు సుధాకర్–మంజుల, అడ్వకేట్ సత్యనారాయణ, నాడెం శ్రీనివాస్ గౌడ్, సుందరగిరి పోశెట్టి, సమ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

## కొచ్చెరువు మత్తడి పరిశీలన

కథలాపూర్, ఏప్రిల్ 2: కథలాపూర్ మండలం గంభీర్‌పూర్ గ్రామ శివారులో కొచ్చెరువు మత్తడిని నీటి పారుదల శాఖ ఈఈ అమరేందర్‌రెడ్డి బుధవారం పరిశీలించారు. గతేడాది కురిసిన భారీ వర్షాలకు కొచ్చెరువు మత్తడి కోతకు గురైంది. మత్తడి మరమ్మతులకు రూ. 20 లక్షలు మంజూరు కావడంతో, చేపట్టాల్సిన పనులను కాంట్రాక్టర్‌కు వివరించారు. వేసవిలో మత్తడి మరమ్మతులు పూర్తి చేయాలని ఆదేశించారు. ఆయన వెంట డీఈ ప్రశాంత్, ఏఈ శ్రీనివాస్, రాజు, తదితరులున్నారు.

## పసుపు క్వింటల్ @ రూ.14,669

మెట్‌పల్లి, ఏప్రిల్ 2: మెట్‌పల్లి వ్యవసాయ మార్కెట్‌లో బుధవారం పసుపు కొమ్ము (కాడి) క్వింటాల్‌కు గరిష్ఠంగా రూ.14,669, కనిష్ఠంగా రూ. 9,099, పసుపు మండ (గోళ) గరిష్ఠంగా రూ. 13,695, కనిష్ఠంగా రూ.9 వేలు, పసుపు చూర గరిష్ఠంగా రూ. 12,911, కనిష్ఠంగా రూ. 9,033 చొప్పున పలికింది. ఒక్క రోజు 21769 క్వింటాళ్లు కొనుగోలు చేశారు. ఇప్పటి వరకు మార్కెట్‌లో 38326 క్వింటాళ్ల పసుపు కొనుగోలు చేసినట్లు మార్కెట్ కమిటీ కార్యదర్శి ఇంద్రసేనారెడ్డి తెలిపారు.

## యాదవులంతా ఐక్యంగా ఉండాలి

కథలాపూర్, ఏప్రిల్ 2: యాదవులంతా ఐక్యంగా ఉండి హక్కులను సాధించుకుందామని యాదవ సంఘం జిల్లా అడహక్ కమిటీ అధ్యక్షుడు గనవేని మల్లేశ్‌యాదవ్ పేర్కొన్నారు. కథలాపూర్ మండలం ఊట్‌పల్లి గ్రామంలో బుధవారం యాదవ సంఘం సమావేశం నిర్వహించారు. యాదవులతో సభ్యత్వం నమోదు చేయించారు. ఈ సమావేశంలో సంఘం ప్రతినిధులు రామాంజనేయులు, నాగేష్, మధు, గణేశ్, పెద్దమల్లేశ్, రాచర్ల రవి, బర్ల మధు, హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

## అధ్యక్ష, ఉపాధ్యక్షులకు అభినందనలు

గొల్లపల్లి, ఏప్రిల్ 2: హైకోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్ష, ఉపాధ్యక్షులు జగన్, రాజేశ్వర్ రెడ్డిని బీఆర్ఎస్వీ రాష్ట్ర కార్యదర్శి పాదం తిరుపతి బుధవారం కలిసి అభినందనలు తెలిపారు. ఆయన వెంట బార్ అసోసియేషన్ మాజీ సభ్యుడు, ఏజీపీ వెల్ముల భరత్ కుమార్ ఉన్నారు.

## కళాశాల మైదానంలో కారు బీభత్సం

- రన్నింగ్ చేస్తున్న ముగ్గురు విద్యార్థులకు గాయాలు

ధర్మపురి, ఏప్రిల్ 2: పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఓ కారు బీభత్సం సృష్టించింది. మైదానంలో కారు డ్రైవింగ్ నేర్చుకుంటున్న క్రమంలో రన్నింగ్ ప్రాక్టీస్ చేస్తున్న ముగ్గురు డిగ్రీ విద్యార్థులను ఢీకొట్టింది. కళాశాల విద్యార్థులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... పట్టణంలోని జూనియర్ కళాశాల మైదానంలో గల వాకింగ్ ట్రాక్‌పై స్థానిక మహాత్మాజ్యోతి బా పూలే డిగ్రీ కళాశాల మొదటి సంవత్సరం విద్యార్థులు కాతర్ల కుమార్‌దాస్, దేవిసోత్ ప్రేమ్‌దాస్, పెదరగల్ల వినయ్ రన్నింగ్ ప్రాక్టీస్ చేస్తున్నారు. అయితే, ధర్మపురికి చెందిన గునిశెట్టి సంతోష్ అనే వ్యాపారి మైదానంలో కారు డ్రైవింగ్ ప్రాక్టీస్ చేస్తున్నాడు. ఈ క్రమంలో కారు అదుపుతప్పి రన్నింగ్ చేస్తున్న విద్యార్థులను వెనుక నుంచి ఢీకొట్టి కొంతదూరం లాక్కొని వెళ్లి కళాశాల ప్రహరీని ఢీకొట్టి ఆగింది. ఈ ప్రమాదంలో కాతర్ల కుమార్‌దాస్‌కు ఎడమకాలు మూడు భాగాల్లో విరిగింది. ప్రేమ్‌దాస్, వినయ్‌కి తీవ్రగాయాలయ్యాయి. కారు కింద ఇరుక్కున్న విద్యార్థులను స్థానికులు బయటకు తీసి ప్రభుత్వ దవాఖానకు తరలించారు. మెరుగైన చికిత్స కోసం జగిత్యాల దవాఖానకు తరలించారు. కాగా, కొమురంభీం జిల్లా చింతలమానేపల్లి మండలం రనవెల్లి గ్రామానికి చెందిన కాతర్ల కుమార్‌దాస్, సంగారెడ్డి జిల్లా నారాయణ్‌ఖేడ్‌కు చెందిన దేవసోత్ ప్రేమ్‌దాస్ తల్లిదండ్రులు కూలీలుగా పని చేస్తున్నారు. మహబూబ్‌నగర్ జిల్లా కొత్తూర్‌కు చెందిన పెదరగల్ల వినయ్‌కు తల్లిదండ్రులు చిన్నప్పుడే మృతి చెందగా.. మేనమామ సంరక్షణలో చదువుకుంటున్నాడు.

## సన్న బియ్యం పంపిణీ ప్రారంభం

మల్యాల(కొడిమ్యాల), ఏప్రిల్ 2: మల్యాల మండలం నూకపల్లిలోని రేషన్ దుకాణంలో సన్నబియ్యం పంపిణీని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం బుధవారం అదనపు కలెక్టర్ బీఎస్ లతతో కలిసి ప్రారంభించారు. అలాగే, మద్దుట్ల గ్రామంలో నీటి కొరత ఉండగా ఎమ్మెల్యే బోర్ వేయించి, మోటార్ ఏర్పాటు చేయించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మధుసూదన్, తహసీల్దార్ మునీందర్, నాయకులు దొంగ ఆనందరెడ్డి, బత్తిని మల్లేశ్వరి –శ్రీనివాస్, దారం ఆదిరెడ్డి, లక్ష్మారెడ్డి, తిరుపతి, రాంలింగారెడ్డి, శ్రీనివాస్, నక్క అనిల్, తదితరులు పాల్గొన్నారు.

కథలాపూర్/కోరుట్ల రూరల్/మేడిపల్లి/మెట్‌పల్లి రూరల్, ఏప్రిల్ 2: కథలాపూర్ మండలం అంబారిపేటలోని రేషన్ షాపుల్లో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ఏఎంసీ చైర్మన్ పూండ్ర నారాయణరెడ్డి, తహసీల్దార్ వినోద్ బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కాయితి నాగరాజు, తొట్ల అంజయ్య, జవ్వాజి రవి పాల్గొన్నారు. కోరుట్ల మండలం పైడిమడుగు, ఐలాపూర్, కల్లూరు, మోహన్‌రావుపేట గ్రామాల్లో సన్నబియ్యం పంపిణీని కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు జువ్వాడి కృష్ణారావు ప్రారంభించారు. ఈ కార్యక్రమాల్లో వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షుడు పన్నాల అంజిరెడ్డి, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు రాజం, సహకార సంఘం అధ్యక్షుడు సంజీవరెడ్డి పాల్గొన్నారు. మేడిపల్లి మండలం కల్వకోట, కొండాపూర్, తొంబర్‌రావుపేట, మెట్‌పల్లి మండలం వేంపేట, మేడిపల్లిలోని రేషన్ దుకాణాల్లో లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాల్లో నాయకులు ఏనుగు రమేశ్‌రెడ్డి, వినోద్‌కుమార్, మహేందర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## నూతన కోర్సు ప్రవేశ పెట్టాలని వినతి

జగిత్యాల టౌన్, ఏప్రిల్ 2: తెలంగాణలో వచ్చే విద్యా సంవత్సరంలో ఇంటర్ ఆర్ట్స్ విభాగంలో చరిత్ర, కామర్స్, అర్థశాస్త్రం, రాజనీతి శాస్త్రం సబ్జెక్టులను కలిపి హెచ్‌సీఈసీ నూతన కోర్సును ప్రవేశపెట్టాలని చరిత్ర పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో బుధవారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో స్పాట్ వాల్యుయేషన్ క్యాంపులో జిల్లా ఇంటర్ విద్యాధికారి నారాయణకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో చరిత్ర పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ తిరుపతి, చరిత్ర లెక్చరర్లు సుదర్శన్, దేవేందర్, నరేశ్, రాంప్రసాద్, రజిత, నిర్మల శ్రీనివాస్, అరవింద్ పాల్గొన్నారు.

## నిషేధిత ప్లాస్టిక్ కవర్లు వినియోగిస్తే చర్యలు

కోరుట్ల, ఏప్రిల్ 2: నిషేధిత ప్లాస్టిక్ కవర్లు వినియోగిస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని మున్సిపల్ కమిషనర్ మారుతీప్రసాద్ హెచ్చరించారు. పట్టణంలోని పలు కిరాణా, బేకరీ, స్వీట్ షాపుల్లో బుధవారం ఆయన తనిఖీలు చేపట్టారు. ఈసందర్భంగా నిషేధిత సింగిల్ యూజ్డ్ ప్లాస్టిక్ కవర్లు వాడుతున్న దుకాణదారులకు రూ. 11 వేల జరిమానా విధించారు. దుకాణాదారులు నిబంధనలు పాటించాలని, ప్లాస్టిక్‌కు బదులుగా జనపనార, బట్ట, కాగితపు సంచులు వాడాలని సూచించారు. లేదంటే జరిమానాతో పాటు షాపులను సీజ్ చేస్తామన్నారు. ఇక్కడ శానిటరీ ఇన్‌స్పెక్టర్ బాలె అశోక్, ఎన్విరాన్మెంటల్ ఇంజినీరు మహేశ్, వార్డు అధికారులు తదితరులున్నారు.

## డీఈవోను సన్మానించిన పీఆర్టీయూ నాయకులు

జగిత్యాల టౌన్, ఏప్రిల్ 2: జిల్లాలో పదో తరగతి పబ్లిక్ పరీక్షలు విజయవంతంగా నిర్వహించిన జిల్లా విద్యాధికారి రామును పీఆర్టీయూ నాయకులు బుధవారం శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఎలాంటి ఆటంకాలు లేకుండా పరీక్షలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో పీఆర్టీయూ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బోయినపల్లి ఆనందరావు, యాళ్ల అమర్‌నాథ్‌రెడ్డి, జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు కన్నవేని మల్లారెడ్డి పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు పనులు ప్రారంభం

మేడిపల్లి, ఏప్రిల్ 2: భీమారం మండలం లింగంపేటలో సీసీ రోడ్డు పనులను బుధవారం మాజీ ఎంపీటీసీ పుప్పాల కొమురయ్య ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు మిట్టపెల్లి రాజరెడ్డి, నాయకులు రాజేందర్ రెడ్డి, రాఘవరెడ్డి, లక్ష్మతిరెడ్డి, చిన్నారెడ్డి, గంగారెడ్డి, రాజిరెడ్డి పాల్గొన్నారు.

## ఎల్ఆర్ఎస్ రాయితీ గడువు పొడిగింపు

జగిత్యాల, ఏప్రిల్ 2: ఎల్ఆర్ఎస్ ఫీజుపై 25 శాతం రాయితీ వర్తింపు గడువును ఈనెల 30వ తేదీ వరకు పొడిగించినట్లు కలెక్టర్ సత్యప్రసాద్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

కోరుట్ల, ఏప్రిల్ 2: ఎల్ఆర్ఎస్ ఫీజుపై 25 శాతం రాయితీ వర్తింపు గడువు ఈనెల 30 వరకు పొడగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసినట్లు మున్సిపల్ కమిషనర్ మారుతీప్రసాద్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## చలివేంద్రం ప్రారంభం

మేడిపల్లి, ఏప్రిల్ 2: భీమారంలో జీర్డ్స్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ప్రయాణికుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని బుధవారం తహసీల్దార్ రవికిరణ్, మార్కెట్ కమిటీ చైర్మన్ మాదం వినోద్‌కుమార్, జీర్డ్స్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు అంగడి ఆనంద్‌కుమార్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షులు సింగిరెడ్డి నరేశ్‌రెడ్డి, ఏనుగు రమేశ్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మిట్టపెల్లి రాజరెడ్డి, డైరెక్టర్ పల్లి భీమయ్య, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పురస్కారాలు అందజేత

కోరుట్ల, ఏప్రిల్ 2: హైదరాబాద్‌లోని ఏకలవ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన రాష్ట్ర స్థాయి స్కూల్ ఐఐటీ, నీట్ ప్రతిభ పోటీల్లో పట్టణంలోని రైజింగ్ హైస్కూల్ విద్యార్థులు దామ గీతిక, మారు రుత్విక, గుంటి మమత రాష్ట్ర స్థాయిలో మొదటి స్థానంలో నిలిచారు. కాగా, హైదరాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో విద్యార్థులకు రామకృష్ణ మఠం ప్రధాన ప్రతినిధి బోదామయానందం చేతుల మీదుగా పురస్కారాలు ప్రదానం చేశారు. విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ కుడేల రాజేంద్రప్రసాద్, ప్రిన్సిపాల్ లిఖిత, షాహనాజ్, అధ్యాపకులు అభినందించారు.

## ప్రీస్కూల్ పిల్లల నమోదు శాతం పెంచాలి

రాయికల్, ఏప్రిల్ 2: అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్రీ స్కూల్ పిల్లల నమోదు శాతాన్ని పెంచాలని ఐసీడీఎస్ సీడీపీవో మమత సూచించారు. రాయికల్ మున్సిపల్ పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రం–5లో బుధవారం రాయికల్ సెక్టార్ పరిధిలోని అంగన్‌వాడీ టీచర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీడీపీవో మమత మాట్లాడుతూ, పిల్లల ఎదుగుదల ప్రతినెలా పర్యవేక్షిస్తూ, తల్లులకు గృహ సందర్శన ద్వారా సలహాలు, సూచనలు అందిస్తూ, తక్కువ బరువు ఉన్న పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పద్మావతి, అంగన్‌వాడీ టీచర్లు, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో రైతు మృతి

ధర్మపురి రూరల్, ఏప్రిల్ 2: ధర్మపురి మండలం నేరెళ్ల శివారులోని జాతీయ రహదారిపై బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో నేరెళ్లకు చెందిన లెంకల లింగన్న(58) మృతి చెందాడు. వివరాల్లోకి వెళ్తే.. లింగన్న బుధవారం సాయంత్రం తన పొలం వద్ద పనులు ముగించుకొని, రహదారి పక్కన నడుచుకుంటూ ఇంటికి వెళ్తున్నాడు. కారు అతివేగంగా వచ్చి వెనుక నుంచి ఢీకొట్టింది. లింగన్న అక్కడికక్కడే మృతి చెందాడు. లింగన్న భార్య లింగవ్వ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ ఉదయ్‌కుమార్ తెలిపారు.

## గుమ్లాపూర్‌లో కేంద్ర బృందం పర్యటన

కోరుట్ల రూరల్, ఏప్రిల్ 2: స్వచ్ఛ భారత్ మిషన్ గ్రామీణ కార్యక్రమంలో భాగంగా ఓడీఎఫ్ ప్లస్ మోడల్ విలేజ్ అయిన కోరుట్ల మండలంలోని గుమ్లాపూర్ గ్రామాన్ని బుధవారం కేంద్ర బృందం సభ్యుడు శ్రీనివాస్, డిప్యూటీ సెక్రటరీ నితన్ వర్మ, సెక్షన్ అధికారి జైపాల్ దక్షు, కన్సల్టెంట్ ఎస్‌బీఎం రాష్ట్ర డైరెక్టర్ సురేశ్‌బాబు సందర్శించారు. గ్రామంలోని కంపోస్టు షెడ్డులో ఎరువుల తయారీ విధానం, తడి, పొడి చెత్త ద్వారా వచ్చే ఆదాయం, ప్రభుత్వ పాఠశాలలో మురుగుదొడ్లు, వంటగదితో పాటు మురుగు కాలువ చివరనున్న ఇంకుడు గుంతలను పరిశీలించారు. గ్రామస్తులతో మాట్లాడి స్వచ్ఛతపై పలు అంశాలను అడిగి తెలుసుకున్నారు. గ్రామం పరిశుభ్రంగా ఉందని, గ్రామస్తులను అభినందించారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీవో రఘువరన్, ఎంపీడీవో వొడెల రామకృష్ణ, స్వచ్ఛ భారత్ కో–ఆర్డినేటర్లు హరిణి, చిరంజీవి, ఎంపీవో కృపాకర్, ఏపీఎం శంకర్, ఏపీవో మమత, కార్యదర్శులు శ్రీనివాస్, నరేశ్, పృథ్వీ, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పశు వైద్యాధికారికి సత్కారం

జగిత్యాల టౌన్, ఏప్రిల్ 2: జిల్లా కేంద్రంలోని పశువైద్య కార్యాలయంలో జిల్లా పశు వైద్య, పశుసంవర్ధక శాఖ అధికారిగా డాక్టర్ వేణుగోపాలరావు ఇటీవల బాధ్యతలు చేపట్టారు. కాగా, బుధవారం ఆయనను తెలంగాణ నాన్ గెజిటెడ్ వెటర్నరియన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి డాక్టర్ బోనగిరి నరేశ్, తెలంగాణ నాన్ గెజిటెడ్ వెటర్నరియన్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కందుకూరి పూర్ణచందర్, ఉపాధ్యక్షుడు గరిగంటి రవి, కార్యదర్శి నాగేందర్‌రెడ్డి, కోశాధికారి గణేశ్, నాయకులు ఎలిగేటి రవీందర్, ఆనందం, రాజ్‌కుమార్, కార్యాలయ సూపరింటెండెంట్ శ్రీనివాస్‌బాబు, లచ్చయ్య, వెంకటరమణ, గంగాధర్‌చారి, టీపీఎస్జీవో జిల్లా అధ్యక్షుడు నాగేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.